
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




http://Epepar.telanganaveena.com | మంగళవారం జూన్ 10 2025 | సంపుటి:2 | సంచి 256 | హైదరాబాద్ | పేజీలు:8 | రూ.3/-

## బస్ పాస్‌దారులకు ఆర్టీసీ షాక్


- భారీగా పెరిగిన పాస్ ధరలు

**తెలంగాణవీణ, హైదరాబాద్**
ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ బిగ్ షాక్ ఇచ్చింది. బస్ పాస్ ఛార్జీలను పెంచింది. బస్ పాస్ ఛార్జీలను 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్ఆర్టీసీ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణ ప్రజలతోపాటు- స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచింది. ప్రస్తుతం ఆర్డినరీ బస్ పాస్ నెలకు రూ.1,150 ఉండగా.. దానిని రూ. 1,400కు పెంచింది. అలాగే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధర ప్రస్తుతం రూ.1,300 ఉండగా.. ఆ ధరను రూ.1,600కు

-మిగతా 2 లో

## 40 నిమిషాలు 20 ప్రశ్నలు


### నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం



- కేబినేట్ ఆమోదంతోనే నిర్మాణానికి ఆమోదం
- సిడబ్ల్యూసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు
- అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ
- కమిషన్ ముందు హరీష్ రావు వాంగ్మూలం
- ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి

**తెలంగాణవీణ, హైదరాబాద్,**
మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు.

-మిగతా 2 లో




## మోదీ 11 ఏళ్ల పాలన స్వర్ణయుగం

- ఆర్థిక పునరుద్ధరణ,జాతీయ భద్రతకు పెద్దపీట
- స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రంగా పురోగమిస్తోంది
- మోడీ పాలనపై హోంమంత్రి అమిత్ షా వెల్లడి

**తెలంగాణవీణ, న్యూఢిల్లీ,**
ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్ల పాలనను స్వర్ణయుగంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పోల్చారు. చెక్కుచెదరని సంకల్పం, అవిశ్రాంత కృషి, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో కూడిన స్వర్ణయుగంగా మోదీ పాలనను పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మూడోసారి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా అమిత్‌షా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోందని అమిత్‌షా అన్నారు.

-మిగతా 2 లో



## 10 శాతం సుంకాన్ని తగ్గించాలి

అమెరికాతో చర్చల సందర్భంగా భారత్ డిమాండ్

**తెలంగాణవీణ, న్యూఢిల్లీ**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్ని దేశాల దిగుమతులపై 10 శాతం బేస్‌లైన్ టారిఫ్ విధించాడు.. ఈ నేపథ్యంలో జులై 9వ తేదీ నాటికి ఈ పన్నులు అమలులోకి వస్తాని ఏప్రిల్ 2వ తేదీన యూఎస్ ప్రెసిడెంట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ- వాషింగ్టన్ మధ్య వాణిజ్య ఒప్పందం కొనసాగుతుంది. జూన్ 4వ తేదీన అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీకి చేరుకుంది. ఒప్పందాల అంశంపై రెండు దేశాల మధ్య ఐదోసారి ముఖాముఖి చర్చలు జరిగాయి. ఇక, ఈ సందర్భంగా

-మిగతా 2 లో



## చెలరేగిన మావోయిస్టులు

- మందుపాతర పేల్చి ఏఎస్పీ హతం
- ఛత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లాలో ఘటన

**తెలంగాణవీణ, రాయ్‌పూర్,**
ఛత్తీస్‌గఢ్ లో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. పోలీసు వాహనాన్ని ఐఈడీతో పేల్చేశారు . ఈ ఘటనలో అదనపు ఎస్పీ ఆకాశ్ రావు ప్రాణాలు కోల్పోగా.. పలువురు పోలీసు అధికారులు గాయాలపాలయ్యారు. ఈ ఘటన సుక్మా జిల్లాలో సోమవారం ఉదయం చోటు చేసుకుందిఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో గత కొన్ని రోజులుగా

-మిగతా 2 లో


## ఆర్టీసిని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్ దే

- గత ప్రభుత్వం వదిలించుకోవాలని చూసింది
- సూర్యాపేటలో 45 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన భట్టి



**తెలంగాణవీణ, సూర్యాపేట**
గతబిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని పూర్తిగా మూసేయాలని చూసారని, కానీ కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గత పాలకులు ఉంటే ఆర్టీసీ ఎప్పుడో కనుమరుగయ్యేదన్నారు. సూర్యాపేట ఆర్టీసీ డిపోలో

-మిగతా 2 లో



## తెలంగాణలో నాలుగు రోజులు వానలు..

- ఈదురుగాలులతో వానలు

**తెలంగాణవీణ, హైదరాబాద్,**
తెలంగాణలో రాగల నాలుగురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలుంటాయని చెప్పింది. వాయువ్య ఉత్తరప్రదేశ్ పరిసర ప్రాంతాల నుంచి మధ్యప్రదేశ్, విదర్భ మీదుగా తెలంగాణ వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోందని పేర్కొంది. ఉత్తర తమిళనాడు నుంచి దక్షిణ

-మిగతా 2 లో

## ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

- ఎందరో కార్యకర్తల ఉసురు పోసుకున్న దుర్మార్గుడు
- జడ్జిలతో సహా ఎందరో ఫోన్లు ట్యాప్ చేసిన నీచుడు
- ప్రభాకర్ రావుకు అమెరికాలో కేసీఆర్ కుటుంబం కౌన్సిలింగ్
- కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసు కూడా గట్టెక్కడం లేదు
- కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్



**తెలంగాణవీణ, హైదరాబాద్,**
మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిం దని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని

-మిగతా 2 లో



## కొత్తగా వెయ్యి అంగన్‌వాడీల నిర్మాణం


- అంగన్‌వాడీల్లో చిన్నారుల ప్రవేశం
- జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి
- మంత్రి సీతక్క ఆదేశాలు

**తెలంగాణవీణ, హైదరాబాద్,**
అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయని, అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండని కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండని సూచించారు. కొత్తగా వెయ్యి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నామని, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా

-మిగతా 2 లో

## భారత్‌లో కొత్త కరోనా కలకలం..!

XFG వేరియంట్ ఎంత ప్రమాదకరమంటే..?



**తెలంగాణవీణ, హైదరాబాద్,**
భారత్‌లో మళ్లీ కరోనా కొత్త వేవ్ కనిపిస్తున్నది. రోజులు గడిచే కొద్ది కేసుల సంఖ్య పెరుగుతూ వస్తున్నది. ప్రస్తుతం కేసుల సంఖ్య 6,491 పెరిగింది. గత 24గంటల్లోనే 358 కొత్త పాజిటివ్ కేసులు రికార్డయ్యాయి. ఈ కేసుల పెరుగుదలకు ఒమిక్రాన్, దాని సబ్ వేరియంట్స్ ఎన్‌బీ1.8.1 కారణంగా తెలుస్తున్నది. తాజాగా ఎక్స్‌ఎఫ్‌జీ వేరియంట్ కేసులు నమోదవుతున్నాయి. ఇండియన్

-మిగతా 2 లో

# 40 నిమిషాలు 20 ప్రశ్నలు

(మొదటి పేజీ తరువాయి)

మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 40 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు? మంత్రుల సబ్ కమిటీ- ఏ అంశాలపై స్టడీ చేసింది? అని అడగ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ రావు తెలిపారు..సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉన్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి... తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే... రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని,సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు.. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేక సార్లు భేటీ- అయ్యారు. వ్యాప్కాన్స్ సంస్త నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, కార్పొరేషణ్ ఏర్పాటు- కేబినెట్ అనుమతులపై హరీష్‌రావును కమిషన్ ప్రశ్నించింది.కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని, నోటి మాటలే కాదు.. ఆధారాలు కూడా సమర్పించానని చెప్పారు. కమిషన్ ఎదుట హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను 7 ప్యాకేజీలుగా విభజించి.. గతంలో పనులు చేశారని, తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని ప్రశ్నించారని, మహారాష్ట్రతో జరిపిన చర్చల మినిట్స్‌ను కూడా కమిషన్‌కు అందించానని హరీష్‌రావు తెలిపారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మాణానికి.. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని..ఈ క్రమంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య 5, 6 సమావేశాలు జరిగాయని, ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పినట్లు- చెప్పానన్నారు. కేసీఆర్ స్వయంగా ముంబై వెళ్లి అడిగినా ఆ ప్రభుత్వం ఒప్పుకోలేదని చెప్పినట్లు హరీష్‌రావు తెలిపారు. ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని కమిషన్‌కు వివరించారు. కేంద్రప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు వివరించారు. కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాడే అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి.. భాజపా ప్రభుత్వం వస్తే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పాం. ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏడేళ్లు మహారాష్ట్ర, దిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంతో తీవ్రంగా విఫలమయ్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది.

## చెలరేగిన మావోయిస్టులు

(మొదటి పేజీ తరువాయి)

భద్రతా దళాలు యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అక్కడ చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. భద్రతా దళాల చర్యతో ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న మావోయిస్టులు.. అదును చూసి దెబ్బతీశారు. భద్రతా దళాలను టార్గెట్ చేస్తూ.. సూక్మా జిల్లాలోని కొంటా ఎర్రబోర్ మార్గంలో మందుపాతరను అమర్చారు. అదే సమయంలో అదనపు ఎస్పీ ఆకాశరావు తన బృందంతో కలిసి గస్తీ కోసం బయల్దేరారు. ఈ క్రమంలో నక్సలైట్లు అమర్చిన మందు పాతర పేలి అదనపు ఎస్పీ ఆకాశరావు ప్రాణాలు కోల్పోగా.. పలువురు పోలీసులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న భద్రతా దళాలు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## బస్ పాస్‌దారులకు ఆర్టీసీ షాక్

(మొదటి పేజీ తరువాయి)

పెంచింది. ఇక మెట్రో డీలక్స్ పాస్ రూ.1,450 ఉండగా.. ఆ ధరను రూ.1,800కు పెంచింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ బస్ పాస్ ధరలనూ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కొత్త బస్ పాస్ ధరలు ఈరోజు నుంచే అమల్లోకి వస్తాయని టీజీఎస్ ఆర్టీసీ స్పష్టం చేసింది. ఈ ఛార్జీల పెంపుతో నగరవాసులపై అదనపు భారం పడనుంది. మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఈ పథకం అమలుతో ఆర్టీసీ తీవ్ర నష్టాల బాటలో నడుస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని మండిపడుతున్నారు. మరోవైపు తమ జీతభత్యాలు పెంచాలంటూ ఆర్టీసీ కార్మికులు గత నెలలో సమ్మెకు పిలుపునిచ్చిన విషయం విదితమే. అయితే ఆర్టీసీ కార్మిక నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. దీంతో ఈ సమ్మెను ఆర్టీసీ కార్మికులు తాత్కాలికంగా వాయిదా వేశారు.ఇక అదే సమయంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపుపై సీఎం రేవంత్ రెడ్డి ఓ కార్యక్రమం వేదికగా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. ఆ అప్పులకు వడ్డీలు చెల్లించడంతోనే తమ ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో కొంత భాగం వెళ్లిపోతుంద న్నారు. అలాంటి వేళ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే.. పరిస్థితి మరింత కష్టంగా మారుతోందని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సమ్మెపై పునరాలోచన చేసుకోవాలంటూ ఆర్టీసీ కార్మిక నేతలకు సూచించారు. అలాంటి వేళ.. ప్రభుత్వంతో జరిగిన సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చిన ఆర్టీసీ కార్మిక నేతలు ఈ సమ్మెను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

## మోదీ 11 ఏళ్ల పాలన స్వర్ణయుగం

(మొదటి పేజీ తరువాయి)

బలమైన నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజాసేవ చేయాలనే తపన ఉంటే సుపరిపాలన సాధ్యమేనని మోదీ ప్రభుత్వం నిరూపించిందని వివరించారు. 2014లో పరిస్థితిని ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టినప్పుడు దేశంలో విధానపరమైన అచేతన స్థితి, నాయకత్వ కొరత, తారాస్థాయిలో అవినీతి ఉండేదని చెప్పారు. ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని, దిశానిర్దేశర లేని పాలన కొనసాగేదని అన్నారు. రైతులు, మహిళలు, వెనుకబడిన తరగతులు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి మోదీ విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. బుజ్జగింపు విధానాలకు బదులు సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్‌తో దేశాన్ని ముందుకు తీసుకెళ్లారని ప్రశంసించారు. జాతీయ భద్రత పరంగా సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ నక్సలిజం చివరి దశలో ఉందని, జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలో శాంతిని పునరుద్ధరించామని, ఇండియా ఇప్పుడు ఉగ్రవాదంపై అసాధారణ రీతిలో వ్యవహరిస్తోందని కొనియాడారు. ఉగ్రవాదంపై ఉక్కుపిడికిలి బిగించిందని, అవసరమైతే శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లయినా ఉగ్రవాదులను మట్టుబెడుతుందని చెప్పారు. మోదీ 3.0 హయాంలో అభివృద్ధి, స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రగతిని పురోగమిస్తోందని, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తెచ్చేందుకు ప్రతి రంగంలోనూ మేక్ ఇండియాను నంబర్ వన్ చేసే దిశగా ప్రయాణం కొనసాగుతోందని చెప్పారు.ద

## 10 శాతం సుంకాన్నితగ్గించాలి

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా కొత్తగా విధించిన 10 శాతం బేస్‌లైన్ సుంకాన్ని తొలగించడమే కాకుండా.. జూలై 9 నుంచి ప్రతిపాదిత 16 శాతం అదనపు సుంకాన్ని కూడా అమలు చేయకూడదని భారత్ డిమాండ్ చేసింది. అమెరికా ఈ సుంకాలను తొలగించకపోతే, అమెరికన్ వస్తువులపై ప్రతీకార సుంకాలను కొనసాగించే హక్కు కూడా తమకు ఉంటు-ందని ఈ సమావేశంలో భారత ప్రతినిధులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు ఉంచారు. అలాగే, జూన్ 10వ తేదీన కూడా ఢిల్లీలో మరోసారి భారత ప్రతినిధులతో ఈ బృందం సమావేశం కానుంది. కాగా, ఇరు దేశాల మధ్య ఒప్పందాలపై ఒక సీనియర్ అధికారి మాట్లాడుతూ.. అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని అన్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఏదైనా ఒప్పందం సమతుల్యంగా, ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలి అని సూచించారు. అమెరికా కూడా ప్రతిస్పందిస్తే, యూఎస్ వస్తువులకు తన మార్కెట్‌ను మరింతగా తెరవడానికి సిద్ధంగా ఉన్నామని భారత్ సూచించింది.. మా వాణిజ్యం పోటీ-తత్వం కాదు, పరిపూరకమైందని సదరు అధికారి తెలిపారు.

## తెలంగాణలో నాలుగు రోజులు వానలు..

(మొదటి పేజీ తరువాయి)

మహారాష్ట్ర తీరం వరకు ఇంటీరియర్ కర్నాటక మీదుగా సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించి ఉందని పేర్కొంది.వాయువ బంగాళాఖాతం, ఆనుకొని ఉన్న ఉత్తర తీర ఒడిశా, దక్షిణ గంగా తీర పశ్చిమ బెంగాల్ వరకు సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని వాతావరణశాఖ పేర్కొంది. ఈ క్రమంలో సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. మంగళవారం కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కొనసాగుతాయని పేర్కొంది.

## ఆర్టీసిని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్ దే

(మొదటి పేజీ తరువాయి)

45 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ గట్టెటెక్కిందన్నారు. కాలుష్య రహిత తెలంగాణ లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్టీసీకి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీని వదిలించుకుని ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీని కాపాడే ప్రయత్నం చేస్తుంది. ఓఆర్ఆర్ పరిధిలో 2,800 ఈవీ బస్సులను తీసుకొచ్చాం. రాష్ట్ర వ్యాప్తంగా ఈవీ బస్సులను దశల వారిగా ప్రవేశపెడతాం. మహాలక్మి పథకాన్ని విజయవంతంగా నడుపుతున్నాం. దేశంలో విజయవంతంగా నడిపిన రాష్ట్రం లేదు . 182 కోట్ల జీరో ఉచిత టిక్కెట్లు- ఇచ్చాం. 6088 కోట్ల రూపాయలు మహాలక్మి పథకం కింద ఆర్టీసీకి చెల్లించాం. మహాలక్మి పథకంతో ఆర్టీసీని ఆర్థికంగా పరిపుష్టి చేశాం. లేదంటే ఆర్టీసీకి ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి ఉండేది కాదని అన్నారు భట్టి విక్రమార్క. మహాలక్ష్మి పథకం పేరిట ఉచిత ప్రయాణంతో కొందరు ఆందోళన చెందారని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలు ఉచిత ప్రయాణం చేసినా ప్రభుత్వం ఆర్టిసికి డబ్బులు చెల్లించిందని అన్నారు.

## కొత్తగా వెయ్యి అంగన్‌వాడీల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

సంఘాలచే కుట్టిస్తున్నామని, పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లు పంపిణీ చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. సచివాలయంలో మంత్రి సీతక్క, సీఎస్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళా సంఘాలచే సోలార్ ప్లాంట్స్‌పెట్రోల్ బంక్స్ ఏర్పాటు-, నూతన మహిళ సభ్యుల గుర్తింపు, కిశోర బాలికలు-దివ్యాంగులు-వయోధిక మహిళా సంఘాల ఏర్పాటు-, ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల నిర్మాణ పనుల పురోగతి, మహిళా సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల స్కూల్ యునిఫామ్‌ల సరఫరా తదితర అంశాలపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహిచారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్షంతో కలెక్టర్లు పనిచేయాలి. తెలంగాణ రైజింగ్ 2047 సాకారం కావాలంటే మహిళా సంఘాలను బలోపేతం చేయాలి. మహిళా సంఘాలచే సోలార్ ఎ÷-లాంట్లు-, పెట్రోల్ బంకులు ఏర్పాటు- చేయించేలా కలెక్టర్లు కృషి చేయాలి. అక్టోబర్ 2న సోలర్ ఎ÷-లాంట్లు- ప్రారంభించే లక్ష్యంతో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. ఇప్పటికే జిల్లాల వారిగా సోలార్ ఇనస్టాలేషన్ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. వారితో సమన్వయం చేసుకుని సోలార్ ఎ÷-లాంట్ల పనులు ప్రారంభించాలని అన్నారు. '22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులను నవంబర్ లోపు పూర్తి చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు పేద పిల్లలు వస్తారు. అంగన్వాడీలు, ప్రభుత్వ బడులు బాగుంటేనే తెలంగాణ బాగుంటు-ంది. వాటి ప్రభావం తెలంగాణ భవిష్యత్తు మీద ఉంటుంది. కాబట్టి వాటిపై స్పెషల్ ఫోకస్ పెట్టండి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నాము. ఈ విద్యా సంవ్సరానికి సంబంధించి 90 శాతం యునిఫామ్ కుట్టు- పనులు పూర్తయ్యాయి. పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లను పంపిణి చేస్తాం. ద

## భారత్‌లో కొత్త కరోనా కలకలం..!

(మొదటి పేజీ తరువాయి)

సార్స్ కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం (INSACOG) డేటా ప్రకారం.. దేశంలో ఈ వేరియంట్ కేసులు 163 రికార్డయ్యాయి. మహారాష్ట్రలో అత్యధికంగా 89 కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత తమిళనాడు (16), కేరళ (15), గుజరాత్ (11), ఆంధ్రప్రదేశ్ (6), మధ్యప్రదేశ్ (6), పశ్చిమ బెంగాల్ (6) కేసులు వెలుగు చూశాయి.

## ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)




బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగి పోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిందని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు. కాంగ్రెస్, భాజపా, భారాస నేతల ఫోన్లు ట్యాప్ చేశారని విమర్శించారు. జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు అన్నారు. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాప్ చేసి ఏం చేశారు? ఆడియోలు ఎవరికి పంపారు? ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకొని ఎవరిని బెదిరించారు అన్న విషయాలు బయటకు రావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క అవినీతి కేసు విచారణ ముందుకు సాగలేదు. ప్రభాకర్‌రావు, సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డిపైనే కాదు...నాతోపాటు- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, జడ్జీల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు ట్యాప్ చేసిన ఘనడు. ప్రభాకర్ రావు వల్ల అనేక మంది జీవితాలు నాశనమైనయ్. ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయ్. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు.. ఆయన వల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని కల్పించారు ఎవరి ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్న బండి సంజయ్.. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు? ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు.. ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు? అన్నవి బహిర్గతం కావాలని బండి సంజయ్ అన్నారు. కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలని.. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని..18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో కూడా విచారణ ముందుకు సాగలేదని బండి విమర్శించారు. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు విన్పించాలని, ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ అభిప్రాయ పడ్డారు. ఇలా ఉండగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫోన్లు టాప్ చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్ రావు వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ప్రణీత్‌కు అండగా ఉన్నారంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి చాలా కాలం అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు సుప్రీం ఆదేశాలతో హైదరాబాద్ వచ్చి సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాను సమాచారాన్ని ధ్వంసం చేశానని ప్రణీత్‌రావు వెల్లడించిన సంగతి తెలిసిందే. కాగా, 2018 నుంచే తెలంగాణలో అక్రమ ట్యాపింగ్ దందా మొదలైనట్లు పోలీసులు గుర్తించారు. కాగా, మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు బంధువే ప్రణీత్ రావు. ప్రణీత్ కెరీర్‌లో అడుగడుగునా ప్రభాకర్ రావు అండగా ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రభాకర్ రావు నల్గొండ ఎస్పీగా ఉన్నప్పుడే ప్రణీత్ ప్రొబేషన్ క్లియరెన్స్ అయ్యింది. అలాగే.. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ కాగానే.. ప్రణీత్‌కు ఎస్ఐబీలో పోస్టింగ్ లభించింది. ఎస్ఐబీలో ఉన్న ఇతర ఇన్‌స్పెక్టర్లను కాదని ప్రణీత్‌ను వెనకేసుకొచ్చాని ప్రభాకర్‌పై ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే నిబంధనలకు విరుద్ధంగా ప్రణీత్‌కు డీఎస్పీగా ప్రమోషన్ ఇప్పించారని కూడా విమర్శలు వచ్చాయి.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811



# స్పేస్‌ఎక్స్ ఆక్సియమ్ మిషన్ వాయిదా..



**తెలంగాణవీణ, న్యూఢిల్లీ,**
స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ వ్యోమనౌక ప్రయోగం వాయిదాపడింది. ఈ విషయాన్ని ఇస్రో చైర్మన్ నారాయణన్ వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం.. స్థానిక కాలంమానం ప్రకారం.. ఈ నెల 10న ఉదయం 8.22 గంటలకు నాసాకు చెందిన కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి దూసుకెళ్లాల్సి ఉండగా.. వాతావరణం అనుకూలించకపోవడంతో ప్రయోగాన్ని వాయిదా వేశారు. ఈ ప్రయోగాన్ని మళ్లీ ఈ నెల 11న నిర్వహించనున్నారు. ఇది ఆక్సియమ్ మిషన్-4లో భాగంగా చేపడుతున్న ప్రత్యేక మిషన్ కావడం విశేషం.డ్రాగన్ క్రూలో భారత్‌కు చెందిన ఎయిర్‌ఫోర్స్ పైలట్ శుభాన్షు శుక్లాతో పాటు మరో ముగ్గురు ఐఎస్ఎస్‌కు వెళ్లాల్సి ఉంది. దాదాపు 28 గంటల ప్రయాణం తర్వాత, జూన్ 11న రాత్రి 10 గంటల ప్రాంతంలో ఈ మిషన్ సిబ్బంది ఇంటర్నేషన్ స్పేస్ స్టేషన్‌కు చేరుకుంటారని భావించారు. ఈ మిషన్ 14 రోజుల పాటు కొనసాగించేందుకు ప్రణాళిక రూపొందించారు. ఆక్సియమ్ 4 మిషన్‌లో భారత్, పోలాండ్, హంగేరీకి చెందిన వ్యోమగాములు ఉన్నారు. ఈ మిషన్‌ను నాసా, ఇస్రో సంయుక్తంగా చేపడుతున్నాయి.

# డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా రాజీవ్ ఘాయ్




**తెలంగాణవీణ, హైదరాబాద్**
ఆపరేషన్ సింధూర్ లో భాగమైన రాజీవ్ ఘాయ్‌కు మరో బాధ్యత లభించింది. భారత ప్రభుత్వం ఆయనను డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా నియమించింది. దీనితో పాటు, ఆయన భారత DGMO గా కూడా పనిచేస్తారు. ఈ విషయాన్ని రక్షణ మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటనతో ధృవీకరించింది. భారత సైన్యం, నిఘా సంస్థతో సహా ఇతర ముఖ్యమైన విభాగాల మధ్య సమన్వయం కోసం డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (స్ట్రాటజీ) పదవిని సృష్టించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది భారత సైన్యంలోని ముఖ్యమైన పోస్టులలో ఒకటి. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ కుమావున్ రెజిమెంట్‌లో సీనియర్ అధికారి. భారత సైన్యంలో కీలక ఆపరేషన్లకు నాయకత్వం వహించారు. డీజీఎంఓ కావడానికి ముందు, ఆయన చినార్ కార్ప్స్‌కు GOC గా ఉన్నారు. ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అనేక మిషన్లలో రాజీవ్ ఘాయ్ ముఖ్యమైన పాత్ర పోషించారు. జూన్ 4న జరిగిన డిఫెన్స్ ఇన్వెస్టిచర్ సెర్మనీ 2025 సందర్భంగా లెఫ్టినెంట్ రాజీవ్ ఘాయ్‌కి ఉత్తమ యుద్ధ సేవా పతకం లభించింది.

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# మేఘాలయ హనీమూన్ కేసులో ట్విస్ట్

**-భర్త రఘువంశీ హత్యకు భార్యనే కుట్ర**
**-భార్య సోనమ్‌ను యూపిలో అరెస్ట్ చేసిన పోలీసులు**



**తెలంగాణవీణ, న్యూఢిల్లీ,**
భార్యతో కలిసి హనీమూన్ కు వచ్చిన ఇండోర్ వ్యక్తి మేఘాలయలో దారుణ హత్యకు గురైన ఘటనలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. భార్యనే భర్త హత్యకు కుట్ర పన్నారనే ఆరోపణలపై ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని గాజీపూర్‌లో అతని భార్యను అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి మరో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. మేఘాలయ డీజీపీ ఇదాషిషా నోంగ్‌రాంగ్ మాట్లాడుతూ.. 28 ఏళ్ల రాజా రఘువంశీ హత్యకు భార్య సోనమ్ హనీమూన్ సమయంలో హంతకులను నియమించుకుని కుట్ర పన్నారని తెలిపారు. ఇటీ-వల వివాహం చేసుకున్న ఈ జంట మే నెలలో మేఘాలయకు చేరుకుని అక్కడి అందమైన ప్రదేశాలను సందర్శించారు. వారు చివరిసారిగా మే 23న సోహ్రా ప్రాంతంలో కనిపించారు. తర్వాత వారు కనిపించ కుండా పోయినట్లు- వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఈ క్రమంలో జూన్ 2న చిరపుంజి సమీపంలోని సోహ్రారిమ్ వద్ద ఉన్న లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనుగొన్నారు. ఆ జంట అదృశ్యమైన రోజున మరో ముగ్గురు వ్యక్తులతో కనిపించారని స్థానిక టూరిస్ట్ గైడ్ పోలీసులకు చెప్పాడు. తర్వాత 17 రోజులుగా కనిపించకుండా పోయిన సోనమ్ ను ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లోని రోడ్డు పక్కన ఉన్న ఓ తినుబండారంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రజా హత్య కేసులో ఏం జరిగిందనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. మేఘాలయలో ఇండోర్ జంట అదృశ్యం కేసులో భార్యను ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాంతో ఈ కేసు కీలకమలుపు తిరిగింది. కాంట్రాక్ట్ కిల్లర్లకు సుపారీ ఇచ్చి భర్త రాజా రఘువంశీని సోనమ్ చంపించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. అయితే తన కుమార్తె అమాయకురాలిని ఆమె తండ్రి దేవీసింగ్ పేర్కొన్నారు. నా కుమార్తెకు ఏ పాపం తెలియదు. నా బిడ్డపై నాకు పూర్తి నమ్మకం ఉంది. ఆమె అలా చేసి ఉండదు. ఇరుకుటుంబాల సమ్మతితోనే వారి పెళ్లి జరిగింది. గాజీపుర్‌లోని రోడ్డుపక్కన ఒక హోటల్ వద్దకు ఆమె చేరుకుంది. అప్పుడు ఏడుస్తూనే ఉంది. అక్కడినుంచి ఫోన్ చేసి, తన లొకేషన్ చెప్పింది. పోలీసులు అక్కడికి వెళ్లి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఇంతవరకు నేను నా కుమార్తెతో మాట్లాడలేదు. ఆమె అలా ఎందుకు చేస్తుంది. మేఘాలయ పోలీసులు అబద్ధం చెప్తున్నారు. నా కుమార్తె తనంతటతానుగానే గాజీపుర్‌కు వచ్చింది. ఆమెను మేఘాలయలో అరెస్టు చేయలేదు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నానని వాపోయారు. ఇన్ని రోజులకు తన కుమార్తె ప్రాణాలతో బయటపడినందుకు సోనమ్ తల్లి ఊపిరి పీల్చుకున్నారు. అయితే అల్లుడి హత్య వెనక ఎవరున్నారో తెలుసుకోవాలని అనుకుంటున్నామని అన్నారు. రాజా రఘువంశీ కుటుంబం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగ్గా.. 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. అయితే, ఈ జంట మే 22న ఓ ద్విచక్ర వాహనాన్ని అద్దెకు తీసుకొని మౌలాకియాత్ అనే గ్రామానికి చేరుకున్నట్లు- మేఘాలయ అధికారులు తెలిపారు. అక్కడే వారి ఆచూకీ గల్లంతు కాగా.. 11 రోజులకు రఘువంశీ మృతదేహం బయటపడింది. తాజాగా సోనమ్ ఉత్తరప్రదేశ్‌లోని గాజీపుర్‌లో పోలీసుల ఎదుట లొంగిపోయింది. ఆమెకు సహకరించిన మరో ముగ్గురిని కూడా అరెస్టు చేసినట్లు- తెలిపారు. రఘువంశీని చంపేందుకు అతడి భార్య సోనమ్ తమకు సుపారీ ఇచ్చినట్లు- నిందితులు విచారణలో వెల్లడించారు. ఆమెకు రాజ్‌కుశ్వాహ్ అనే వ్యక్తితో సంబంధం ఉందని, దాంతో ఆమె తన భర్త హత్యకు కుట్ర పన్నిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. సోనమ్ మాకు కాల్ చేసింది. మా సమాచారంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె చాలా భయపడిపోయింది. సోనమ్ లొకేషన్ ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉంది. మధ్యప్రదేశ్‌లో ఇతర అనుమానితుల్ని అరెస్టు చేశారు. ఇక్కడ చాలా తేడా కనిపిస్తోంది. ఆమె చెప్పిన తర్వాతే ఏం జరిగిందనే దాన్ని మేం నమ్ముతాం అని మృతుడి సోదరుడు విపిన్ మీడియాకు వెల్లడించారు.

# ఎన్ఐఏ కస్టడీలో తహవ్వూర్ రాణా..

**కుటుంబ సభ్యులతో మాట్లాడేందుకు కోర్టు అనుమతి**



**తెలంగాణవీణ, న్యూఢిల్లీ,**
26/11 ముంబై ఉగ్రదాడి కేసులో అరెస్టై ఎన్ఐఏ కస్టడీలో ఉన్న తహవ్వుర్ హుస్సేన్ రాణా తన కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. జైలు నిబంధనలకు అనుగుణంగా, తీహార్ జైలు సీనియర్ అధికారి పర్యవేక్షణలో రాణా తన కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడొచ్చని ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు తెలిపింది.ప్రస్తుతం కస్టడీలో ఉన్న 64 ఏళ్ల తహవ్వూర్ రాణా తన కుటుంబ సభ్యులతో మాట్లాడేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మే 27న న్యూఢిల్లీలోని కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు అందుకు అనుమతి ఇచ్చింది. జైలు నిబంధనల ప్రకారం.. రాణాకు భవిష్యత్తులో క్రమం తప్పకుండా ఫోన్‌లో మాట్లాడే వెసులుబాటు కల్పించాలా వద్దా అనేదానిపై జైలు అధికారుల నుంచి కోర్టు వివరణాత్మక నివేదికను కోరింది. అంతేకాదు, రాణా ఆరోగ్య సమస్యలపై కూడా నివేదికను పది రోజుల్లో సమర్పించాలని ఆదేశించింది. ముంబై ఉగ్రదాడి కుట్రదారు డేవిడ్ కోల్‌మాన్ హెడ్లీతో తహవూర్ రాణాకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇద్దరూ కలిసి ఉగ్రదాడికి ప్రణాళిక రచించారు. దాడి అనంతరం అమెరికాకు పారిపోయిన రాణాను ఇటీవలే స్వదేశానికి రప్పించారు. భారత్ అప్పగించవద్దంటూ రాణా దాఖలు చేసిన రివ్యూ పిటిషన్‌ను అమెరికా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. దాంతో అతడిని భారత్‌కు అప్పగించారు. కాగా భారత్‌లో అక్రమంగా చొరబడిన 10 ఉగ్రవాదులు 2008 నవంబర్ 26న తమ నరమేధం మొదలుపెట్టారు. రెండు లగ్జరీ హోటళ్లు, రైల్వేస్టేషన్, జెవిస్ సెంటర్ ఇలా నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో ఏకంగా 60 గంటలపాటు సాగిన నరమేధంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు భద్రతాసిబ్బంది కూడా ఉన్నారు. భద్రతా బలగాల దాడిలో 9 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. మరో ఉగ్రవాది కసబ్‌ను ప్రాణాలతో పట్టుకున్నారు. ఆ తర్వాత అతడికి ఉరిశిక్ష విధించారు.

# మోడీ 11 ఏండ్ల పాలనకు సున్నా మార్కులు

**- కర్నాటక సీఎం**



**తెలంగాణవీణ, హైదరాబాద్**
మోడీ 11 ఏండ్ల పాలనపై ప్రజలు సున్నా మార్కులు వేశారని కర్నాటక సీఎం సిద్ధరామయ్య ఎద్దేవా చేశారు. బీజేపీ పాలనలో ప్రచార ఆర్భాటం తప్పా ఏమి లేదని మైసూర్ మీడియా సమావేశంలో విమర్శించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, కేంద్ర పన్నుల వికేంద్రీకరణలో రాష్ట్రాలకు 50% వాటా ఉండాలని ఆయన అన్నారు, కానీ ఆయన ప్రధానమంత్రి అయినప్పుడు ఆయన ఏమి చేశారని ప్రశ్నించారు. ప్రధానమంత్రి అయిన తర్వాత ఆయన దీనికి విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపించారు. కర్ణాటకకు కేంద్రం నుండి అన్యాయం జరిగిందని సిద్ధరామయ్య ఆరోపించారు. కర్ణాటకకు అన్యాయం జరిగిందనీ తాము బీజేపీని అడిగినప్పుడు, తమపై అపవాదులని నిందలు వేశారని కర్నాటక సీఎం గుర్తు చేశారు. ప్రధాని మోడీ 11 ఏళ్లలో దేశ ముఖ చిత్రాన్ని మార్చేశారని కేంద్రమంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. జూన్ 9 నాటికి మోడీ ప్రభుత్వం వచ్చి 11 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా పార్టీ ప్రధాన కార్యాలయంలో జేపీ నడ్డా మీడియాతో మాట్లాడారు. దేశంలో మోడీ రాజకీయ సంస్కృతిని మార్చారని.. ప్రభుత్వాన్ని జవాబుదారీగా మార్చారని పేర్కొన్నారు. ఈ 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం ఊహించలేని విజయాలను సాధించిందని కొనియాడారు.

# సింగపూర్ కంటైనర్ షిప్‌లో పేలుడు..

**ఇండియన్ నేవీ రెస్క్యూ**



**తెలంగాణవీణ తిరువనంతపురం**
సింగపూర్‌కు చెందిన కంటైనర్ షిప్‌లో పేలుడు సంభవించింది. దట్టంగా పొగలతోపాటు మంటలు ఎగసిపడ్డాయి. ఈ విషయం తెలిసిన వెంటనే రెస్క్యూ ఆపరేషన్ కోసం ఇండియన్ నేవీ రంగంలోకి దిగింది. సోమవారం ఉదయం కేరళ తీరంలో సింగపూర్ కంపెనీకి చెందిన కంటైనర్ షిప్ ఎంవీ వాన్ హై 503లో పేలుడు సంభవించింది. ముంబైలోని మారిటైమ్ ఆపరేషన్స్ సెంటర్ ద్వారా కొచ్చిలోని మారిటైమ్ ఆపరేషన్స్ సెంటర్‌కు సమాచారం అందినట్లు రక్షణ శాఖ తెలిపింది. దీంతో రెస్క్యూ ఆపరేషన్ కోసం ఇండియన్ నేవీ రంగంలోకి దిగినట్లు చెప్పింది. కొచ్చిలో ఉన్న యుద్ధ నౌక ఐఎన్ఎస్ సూరత్‌ను ఆ కంటైనర్ షిప్ వద్దకు పంపినట్లు వెల్లడించింది.కాగా, 12.5 మీటర్ల వెడల్పు, 270 మీటర్ల పొడవున్న ఈ కంటైనర్ షిప్ జూన్ 7న కొలంబో నుంచి బయలుదేరింది. జూన్ 10న ముంబైకు చేరుకోవాల్సి ఉన్నది. అయితే సోమవారం ఉదయం 10.30 గంటలకు షిప్ డెక్ కింద నుంచి పేలుడు సంభవించింది. ఈ నేపథ్యంలో అందులో ఉన్న 22 మంది సిబ్బందిలో 18 మంది ఆ నౌకను వీడి బోటులో ప్రయాణించారు. ఇండియన్ నేవీ, కోస్ట్‌గార్డ్ దళాలు వీరిని రక్షించాయి. మరోవైపు మంటల్లో చిక్కుకున్న సింగపూర్ కంటైనర్ షిప్ పరిస్థితిని అంచనా వేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఇండియన్ నేవీ తెలిపింది. నేవీ డోర్నియర్ ఎయిర్‌క్రాఫ్ట్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొంది

# సంపాదకీయం

## స్కూళ్లు తెరిచే వేళ... నిర్లక్ష్యం వీడాలి!

మరో రెండు రోజుల్లో పాఠశాలలు తెరవబోతున్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మాత్రం ఎప్పటి లాగేనే ఇప్పటికే ఫిజులు వసేలు చేసేసుకున్నాయి.
లక్షల్లో ఫీజలలో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. తల్లిదండ్రులు ఆందోలనలు గాలిలో కలిసి పోయాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పాలకుల ప్రైవేట్ ఫీజుల దోపిడీని కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయి. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా.. ఆచరణలో మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా విద్యారంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తుతున్నా పట్టించుకోవడం లేదు. ఫీజుల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్కలేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రభుత్వాలు మారి రేవంత్ రెడ్డి, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో టెన్త్ మూల్యాంకనంలో అనేక అవకతవకలు బయటపడ్డాయి. దీనిని బయటకు పెద్దగా పొక్కకుండా మేనేజ్ చేశారు. ఇలా విద్ఆయరంగంలో అవతకవలు మొదలు, ఫీజుల మోత, సౌకర్యాల విషయంలో ప్రభుత్వాలు పెద్దగా దృష్టి సారించడం లేదు. ఇకపోతే పరీక్షల్లో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై హైదరాబాద్‌లో ఏటా తల్లిదండ్రులు ఆందోళన చేసిన ఫలితం కానరాలేదు. ఏటా ఇది జరుగుతూనే ఉంది. అయినా ఫీజుల దోపిడీ పెరగుతోందే తప్ప ఆగడం లేదు. లెక్కాపత్రం లేకుండా వసూలు చేస్తున్న మొత్తాలతో మధ్యతరగతి ప్రజలు కుదేలవు తున్నారు. నిజానికి తెలంగాణలో కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తానని ఆనటి సిఎం కెసిఆర్ పలుమార్లు ప్రకటించారు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యా విధానంలో చదవాలన్న ఆకాంక్షను ప్రకటించారు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇలా కబుర్లు చెప్పి,ప్రజలను నమమించి బురిడీ కొట్టించారు. నిజానికి కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. స్కూళ్లను ఇంటిగ్రేడ్ చేస్తామని, కులరహిత హాస్టళ్లు తొలగిస్తామని చెప్పినా..కార్యరూపం దాల్చడం లేదు. కొత్తగా గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, కులాలా వారీగా అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల విద్యారంతంలో సంస్కరణలు అటకెక్కించారనే భావించాలి. ఎపిలో సర్కార్ స్కూళ్లను బాగుచేస్ఆమని, విద్యాదీవెనతతో కిట్లు ఇస్తున్నామని చెప్పారు. ఇకపోతే హైదరాబాద్, తదితర పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్సహించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలులేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అందుకే అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు కల్పించాలి. దాని వల్లనే కార్పోరేట్ విద్యాసంస్థల పెత్తనాన్ని అడ్డుకోవచ్చు. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం ద్వారా భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే గలిగేలా చేయాలి. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాల కారణంగా క్రీడారంగం వెనకబడింది. విద్యాసంస్థలు సైతం వీటిని ప్రోత్సహిం చడం లేదు.

# ఆన్‌లైన్ ఫుడ్ బిజినెస్‌లోకి ర్యాపిడో..

**-తక్కువ కమీషన్లతో స్విగ్గీ, జొమాటోకు గట్టి పోటీ ఇచ్చేందుకు రెడీ..!**




**తెలంగాణవీణ, న్యూఢిల్లీ,**
ప్రముఖ క్యాబ్ సర్వీసుల సంస్థ ర్యాపిడో కొత్త బిజినెస్‌లోకి అడుగుపెట్టబోతున్నట్లు తెలుస్తోంది. తన వ్యాపార విస్తరణలో భాగంగా ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ రంగంలోకి అడుగుపెట్టే యోచనలో ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్న స్విగ్గీ, జొమాటో సంస్థలకు గట్టి పోటీ ఇచ్చేందుకు రెఢీ అయినట్లు తెలిసింది.ప్రస్తుతం ఫుడ్ డెలివరీ మార్కెట్‌లో దిగ్గజ ఫుడ్ డెలివరీ సంస్థలైన జొమాటో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఈ విభాగంలో ఎన్ని సంస్థలు ఉన్నా వాటిని వెనక్కి నెట్టి మొదటి రెండు స్థానాల్లో రాణిస్తూ.. మార్కెట్ లీడర్లుగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు సంస్థలకు గట్టి పోటీ ఇచ్చేందుకు ర్యాపిడో సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే పలు రెస్టారెంట్ల నిర్వాహకులతో సంస్థ ప్రతినిధులు సమావేశం అయినట్లు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా నివేదిస్తోంది. నేషనల్ రెస్టారెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. జూన్ చివరి నాటికి లేదా జులై ప్రారంభంలో బెంగళూరులో డ్రైరన్ ఉంటుందని సమాచారం. ఆర్డర్ విలువ ఆధారంగా రెస్టారెంట్ల నుంచి ర్యాపిడో 8 నుంచి 15 శాతం కమీషన్లు వసూలు చేస్తుందని ఎగ్జిక్యూటివ్‌లు తెలిపారు . రూ.400 కంటే తక్కువ ఆర్డర్‌లపై రూ.25, రూ.400 కంటే ఎక్కువ ఆర్డర్‌లపై రూ.50 రుసుముగా వసూలు చేయనున్నట్లు సమాచారం. జొమాటో, స్విగ్గీతో పోలిస్తే ఈ మొత్తం చాలా తక్కువ. ప్రస్తుతం ఆ రెండు సంస్థలూ 16 నుంచి 30 శాతం వరకూ రెస్టారెంట్ల నుంచి కమీషన్లు వసూలు చేస్తున్నాయి. 2015లో ర్యాపిడో క్యాబ్ బుకింగ్ సేవలను ప్రారంభించింది. ఇప్పటికే 100కుపైగా నగరాల్లో ర్యాపిడో బైక్, ఆటో, ఆటో షేర్, క్యాబ్ సేవలను అందిస్తోంది. 2025 నాటికి దేశ వ్యాప్తంగా మొత్తం 500 నగరాలకు తమ క్యాబ్ సేవలను విస్తరించాలని ర్యాపిడో కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పుడు ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ విభాగంలోకి సైతం ఎంట్రీ ఇస్తుండటం విశేషం.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ అఫ్రోజ్ కు పీ.హెచ్. డీ

**తెలంగాణవీణ, శేరిలింగంపల్లి**
ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి మొహమ్మద్ అఫ్రోజ్ ను డాక్టరేట్ వరించింది. నూతన హెటెరోసైక్లిక్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, వర్గీకరణ, జీవ మూల్యాంకనం, పరమాణు డాకింగ్ పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ అసాధారణ పరిశోధన, ఔషధ రసాయన శాస్త్ర రంగానికి గణనీయమైన కృషినిసూచిస్తోందన్నారు. చర్య యొక్క సంభావ్య విధానాలను మరింత అర్థం చేసుకోవడానికి, సిలికో మాలిక్యులర్ డాకింగ్ అధ్యయనాలు డాక్టర్ అఫ్రోజ్ పరిశోధన నిర్వహించినట్టు తెలిపారు. ఇది సంశ్లేషణ చేయబడిన ఉత్పన్నాలు, వివిధ లక్ష్య ప్రోటీన్ల మధ్య బలమైన బైండింగ్ అనుబంధాలను



వెల్లడించిందన్నారు. అదనంగా ఎ.డి.ఎం.ఇ.టి ప్రొఫైలింగ్ ఈ సమ్మేళనాలు లిన్పిక్స్ యొక్క ఐదు నియమాలకు కట్టుబడి ఉన్నాయని నిర్ధారించినట్టు తెలిపారు. ఇది ఆశాజనమైన ఫార్మకోకైనటిక్ లక్షణాలు, ఔషధ సారూప్యతను సూచిస్తోందన్నారు.ఈ పరిశోధన ఫలితాలు ఈ సమ్మేళనాల చికిత్సా అనువర్తనాలలో, ముఖ్యంగా క్యాన్సర్, మల్టీడ్రగ్ రెసిస్టెంట్ (ఎండీఆర్) బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల చికిత్సలో భవిష్యత్తులో అన్వేషణకు బలమైన పునాది వేస్తాయని తెలిపారు. మరింత ప్రభావవంతమైన, లక్ష్య చికిత్సలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉన్న ఔషధ రసాయన శాస్త్రవేత్తలకు ఇది విలువైన అంతర్దృష్టులను అందిస్తుందన్నారు. డాక్టర్ అఫ్రోజ్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ అఫ్రోజ్ విజయం, విద్యా నైపుణ్యం, అత్యాధునిక పరిశోధన, సామాజిక ప్రభావం పట్ల గీతం యొక్క శాశ్వత నిబద్ధతకు ఒక ఉదాహరణగా నిలుస్తుందని తెలిపారు.

# ప్రధాని మోడీని కలసి శుభాకాంక్షలు తెలిపిన ఆచారి



**తెలంగాణవీణ,ఆమనగల్,**
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముచ్చటగా మూడవసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం పూర్తిచేసుకున్న సందర్భంగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి ఆయనను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

# పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

**తెలంగాణవీణ, పెగడపల్లి,**
ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ కి మంత్రి పదవి వచ్చిన సందర్భంగా ఈరోజు పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచి పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సబ్ జూనియర్ హాకీ టోర్నీలో కరీంనగర్ జిల్లాకి ప్రాతినిధ్యం



**తెలంగాణవీణ, కరీంనగర్,**
ఆదిలాబాద్‌లో సోమవారం నుండి ఈ నెల 11వ తేదీ వరకు జరుగుతున్న రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హాకీ టోర్నమెంట్‌లో కరీంనగర్ జిల్లా తరఫున హాకీ క్రీడాకారులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ సెక్రెటరీ తారక్ హైమద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బండా శ్రీనివాస్, మాట్లాడుతూ,మా జిల్లా నుంచి ఎంపికైన యువ ఆటగాళ్ల ప్రతిభను చాటుకుని జిల్లా ఖ్యాతిని మరింతగా పెంచుతారనే ఆశాభావం ఉన్నది. రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించి జాతీయ స్థాయికి అర్హత పొందాలని ఆకాంక్షిస్తున్నాం అని తెలిపారు.

**టోర్నమెంట్ కోసం కరీంనగర్ జిల్లా నుంచి ఎంపికైన జట్టు సభ్యులు**
కృతిక్ పటేల్, చిన్నవేని అఖిల్,వినీల్ కుమార్, కొండపాక రిత్విక్, జయంత్,రామ్ చరణ్, కిషోర్, మొహమ్మద్ అవాన్, దుర్గరాజు, సర్దార్ అశ్మీత్ సింగ్, సర్దార్ కరణ్‌రాజ్ సింగ్,శ్రీరామ్ (కెప్టెన్), సాయి విఘ్నేష్, సోని అశుతోష్, హర్షిత్, తల్లపెల్లి సైనాథ్, తమ్మిశెట్టి శశాంక్, హర్వీందర్ సింగ్, తల్లపెల్లి విష్వక్సేన్.ఈ యువ క్రీడాకారులకు జిల్లాలోని క్రీడాభిమానుల నుంచి అభినందనలు తెలిపారు.

# కాలనీ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రమాణం చేస్తున్నాం

–అధ్యక్షుడు మేడ బాపురాజు,ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, కోశాధికారి శివకుమార్

**తెలంగాణ వీణ/నాచారం:**
గమేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచర్ల చిన్న క్రాంతికాలనీ లో గత వారం రోజుల క్రితం ముగిసిన కాలనీ ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షుడు మేడ బాపురాజు, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, కోశాధికారి శివకుమార్ ప్రమాణ స్వీకారం ఆదివారం నిర్వహించారు.ఈ ప్రమాణ స్వీకారానికి బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ చందర్ గౌడ్, మాజీ కో–ఆప్షన్ నెంబర్ రంగ బ్రహ్మన్న గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త ప్రభాకర్ గౌడ్, బోడుప్పల్ బిజెపి ఈస్ట్ జోన్ అధ్యక్షులు ఏర్పుల మహేష్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాసాల కుమార్ యాదవ్, కాంగ్రెస్ యువ నాయకులు బింగి యోగేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం వారు



అధ్యక్షుడు బాపురాజు,ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి లు మాట్లాడుతూ... చుట్టుపక్కల కాలనీ వాసులకు రెండుసార్లు కాలనీ ఎన్నికలు జరిగాయి,కానీ చిన్న క్రాంతి కాలనీలో కొన్ని విభేదాల వల్ల నిర్వహించక పోవడంతో కాలనీ వాసులు మొత్తం ఏకమై ఏ ఒక్క రాజకీయ నాయకుని ప్రమేయం లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవడం చాలా ఆనంద దాయకం. ఎన్నికల్లో గెలుపు, ఓటమిలు సహజం, కాబట్టి ఓడిపోయిన వారు కృంగిపోకుండా, గెలిచిన వారికి సహకరించి కాలునీ అభివృద్ధిలో తోడ్పాటుగా నిలవాలని సూచించారు. అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రమాణం చేస్తామని అన్నారు.ముఖ్య అథిదులు మాట్లాడుతూ...కాలనీ అభివృద్ధి విషయంలో గెలుపొందిన కమిటీ సభ్యులు, కాలనీ వాసులను కలుపుకొని సమస్యలపై బోడుప్పల్ అధికారులకు వినతి పత్రాలు అందించినట్లయితే వాటిని నెరవేర్చే దిశగా మా వంతు మేము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఉన్నటువంటి డ్రైనేజీ, రోడ్లు, నీటి సమస్యలను పరిష్కరించాలని గెలుపొందిన కమిటీ సభ్యులు నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు. దాంతో పాటుగా చిన్న క్రాంతి కాలనీకి కాలనీ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు.దీనికి గాను నాయకులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గొరిగే నరసింహ కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ నిలుగొండ వెంకటేష్ గౌడ్,సలహాదారులు, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు,సహాయ కార్యదర్శులు, మెంబర్లు, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

**తెలంగాణ వీణ,మహబూబ్నగర్...**
ప్రజావాణి లో 96 దరఖాస్తుల స్వీకరణ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రజా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. అర్జీదారుల దరఖాస్తులలో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో 96 దరఖాస్తులు రాగా అందులో రెవెన్యూ,వ్యవసాయ శాఖ,పంచాయతీ రాజ్,ఇతర శాఖల కు సంబంధించి దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షా కాలంలో డెంగ్యూ సీజనల్ వ్యాధుల నియంత్రణకు పారిశుధ్య చర్యలు తీసుకోవాలని,నీరు నిల్వ లేకుండా చూడాలని,త్రాగు నీటి వనరుల వద్ద పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు పంచాయతీ రాజ్ శాఖ పంచాయతీ



కార్యదర్శులు,ఎం.పి. ఓ లను మండల ప్రత్యేక అధికారులు సమీక్షించాలని అన్నారు.పదిమంది కంటే ఎక్కువ ఉన్న పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులను పరిశీలించేందుకు అంతర్గత ఫిర్యాదుల కమిటీ లలో ఉన్న మహిళ సభ్యులలో కొత్తగా వచ్చిన వారి వివరాలు అప్డేట్ చేసి మహిళా,శిశు సంక్షేమ శాఖకు పంపించాలని ఆదేశించారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎస్.సి.,ఎస్.టి.,బి.సి.,మైనార్టీ కార్పొరేషన్ ద్వారా యూనిట్ ల గురించి కొనుగోలు కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కమిటీ లు సమావేశం జరిపి యూనిట్ ల కొనుగోలు సంబంధించి డి.పి.అర్ సమర్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో జడ్.పి.సి. ఈ. ఓ వెంకట రెడ్డి,డి.అర్.డి. ఓ నర్సింహులు,వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ప్రధాన మురికి కాలువల పూడిక తీత పనులు పూర్తిగా చేపట్టాలి

–సిపిఎం ఆధ్వర్యంలో నిరసన...డబ్బికార్ మల్లేష్

**తెలంగాణ వీణ,మిర్యాలగూడ...**
పట్టణంలోని ప్రధాన మురికి కాలువల పూడిక తీత పనులు పూర్తిగా చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం సీతారాంపురం లోని మురికి కాల్వను పరిశీలించి అక్కడే నిరసన తెలిపారు. సీతారాంపురం ముత్తిరెడ్డి కుంట మురికి కాలువల పూడికతీత పనులకు గాను నాలుగు విభాగాలుగా 60 లక్ష రూపాయలు కేటాయించారని తెలిపారు. ఆయా బిడ్జిల వద్ద కంపచెట్లు, పిచ్చి మొక్కలు, మురికి నీటితో నిండి ఉన్నాయని చెప్పారు. ఇటీవల మున్సిపల్ అధికారులు కేవలం బ్రిడ్జి దగ్గర మాత్రమే నామమాత్రంగా పూడిక తీశారని ఆరోపించారు. తీసిన సిల్ట్ బ్రిడ్జిలపైనే వేసి క్లీనింగ్ చేయలేదని దీనివల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని విమర్శించారు. కాల్వలలో పిచ్చి మొక్కలు మురికి నీరు అలాగే ఉందని






ఇప్పుడు వర్షాలు పడితే నీరు పారకుండా బ్రిడ్జిలో జామ్ అయి సమీపంలో ఉన్న ఇండ్లలో వరద నీరు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. నామ మాత్రంగా పనులు చేసి బిల్లులు డ్రా చేసుకుంటున్నారని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పూడికతీత పనులు పూర్తిగా చేపట్టాలని డిమాండ్ చేశారు. కాల్వలో ఉన్న సిల్టును పూర్తిగా తీసివేయాలని కోరారు. వరద నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవి నాయక్, టూ టౌన్ కార్యదర్శి బావాండ్ల పాండు, సీనియర్ నాయకులు గాదె పద్మ, మాజీ కౌన్సిలర్ వీరాచారి, భాస్కర్, నాగుల్, సాహెబ్, యాదమ్మ, బాబా, అతిక్ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ స్టేడియం చెట్లు నాటిన ఎన్. రామచందర్ రావు..

**తెలంగాణ వీణ/తార్నాక:**
తార్నాక డివిజన్ లో పర్యావరణం పరిరక్షణ కార్యక్రమం లో బాగంగా లాలాపేటలోని జయశంకర్ స్టేడియం ( జీ హెచ్ ఎం సి) గ్రౌండ్ లో చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్. రామచందర్ రావు, బిజెపి సీనియర్ నాయకులు వెంకటరమని , అసెంబ్లీ కన్వీనర్ కందాడి నాగేశ్వర్ రెడ్డి, రవిప్రసాద్ గౌడ్, విచ్చేసినారు ఈ



కార్యక్రమంలో పర్యావరణం పరిరక్షణ జిల్లా కన్వీనర్ ప్రభుగుప్త అసెంబ్లీ కన్వీనర్ పోచయ్య యాదవ్, డివిజన్ అధ్యక్షులు బండారి ఉపేందర్ యాదవ్, తార్నాక డివిజన్ పర్యావరణ పరిరక్షణ కన్వీనర్ తునుకోజు శ్రీనివాస్ చారి వెంకటేష్ గౌడ్,వేణు యదవ్, కనకట్ల హరి, గణేష్ ముదిరాజు, బిక్షపతి యాదవ్, వీరన్న, కో కన్వీనర్ జమ్మికుంట వేణు, కృష్ణమూర్తి, రాజుజైన్, ప్రకాష్ గౌడ్, రామ వర్మ, ప్రమోద్ కుమార్, సతీష్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, అయ్యప్ప రెడ్డి, కరుణాకర్, మహేష్, నేతికర్ మహేష్, నరసింహ,గోపి ,సత్యవతి,అనూష,జ్యోతి, సరోజ, మమత,తదితరులు పాల్గొన్నారు.

# వడియారంలో బడిబాట ర్యాలీ




**తెలంగాణ వీణ/ చేగుంట...**
మెదక్ జిల్లా, చేగుంట మండలం, వడియారం గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. “బడి ఈడు పిల్లలు–బడిలోనే ఉండాలి”... “పనికి ఎందుకు తొందర–చదువుకో ముందర”...”ప్రైవేటు పాఠశాలలు వద్దు–ప్రభుత్వ పాఠశాలలు ముద్దు”..అని నినాదాలు చేస్తూ ..ఇంటింటా కరపత్రాలను పంచుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పినట్లు అయితే పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని.. ప్రభుత్వ పరంగా కలిగే ప్రయోజనాలు పొందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ప్రియదర్శిని, వసంత, సంతోషిమాత సీఆర్పీ రమేష్, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్



**తెలంగాణ వీణ /చేగుంట...**
మెదక్ జిల్లా, చేగుంట మండలం, ఇబ్రహీంపూర్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల మరణించిన ముప్పిడి మంగవ్వ కుటుంబానికి దశ దిన కర్మకు 50 కిలోల బియ్యం అందజేసిన చౌదరి శ్రీనివాస్ ఇట్టి ఈ కార్యక్రమంలో దొర గొల్ల పోచయ్య మరిపల్లి గణేష్ సాకలి కుమార్ నీల యాదయ్య ముప్పిడి మల్లయ్య ఎర్రగుళ్ల వెంకన్న ముప్పిడి రాజు పిడి కనకరాజు ముప్పిడి కిష్టయ్య ముప్పిడి కర్ణాకర్ ముప్పిడి నరసయ్య ముప్పిడి శేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

**తెలంగాణ వీణ....**
అడ్లూరిని అభినందించి, ఆశీర్వదించిన మంత్రి దామోదర ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించిన మంత్రి దామోదర సామాజిక న్యాయానికి కేరాఫ్ కాంగ్రెస్ అని పేర్కొన్న దామోదర ఎస్సీ వర్గీకరణ, కుల గుణన, బీసీల



రిజర్వేషన్ల పెంపు, మంత్రి వర్గంలో నలుగురు ఎస్సీలకు స్థానం కల్పించడం, స్పీకర్గా అవకాశం ఇవ్వడం వంటి అంశాలను గుర్తు చేసుకున్న మంత్రులు

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.

### ప్రజావాణిలో 61 ఫిర్యాదులు



**తెలంగాణ వీణ,సంగారెడ్డి...**
సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ మొత్తం 61 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఇట్టి ఫిర్యాదులలో రెవెన్యూ సమస్యలపై 15, సివిల్ సప్లైపై 4, సర్వే ల్యాండ్స్ రికార్డుపై 5, పంచాయతీరాజ్ సమస్యలపై 8, మున్సిపల్ సమస్యలపై 4, విద్యాశాఖపై 2, పింఛన్ల సమస్యలపై 7, మత్స్య శాఖపై 5, వైద్య ఆరోగ్యం పై 2, ఇతర శాఖలపై ఫిర్యాదులు 9, ఫిర్యాదుల వచ్చినట్లు తెలిపారు. ఇట్టి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మరియు జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీఐ



**తెలంగాణ వీణ,గోపాల్ పేట్...**
మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను సోమవారం వనపర్తి సిఐ కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు సెంట్రల్ లాకింగ్ సిస్టం, అదేవిధంగా నిఘా నేత్రాల నిర్వహణ తీరుపై ప్రత్యేకంగా ఆరా తీశారు. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజల సహకారంతో పోలీసులు నిఘా నేత్రాలను పెట్టించాలని పోలీస్ స్టేషన్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ఈ. నరేష్ కుమార్, పోలీస్ సిబ్బంది పరంధాములు, గోపాల్ నాయక్, ఆంజనేయులు, శీను నాయక్, తదితరులు ఉన్నారు.

## మిర్యాలగూడ పట్టణంలో రుద్ర గెలాక్సీని ప్రారంభించిన .... ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**తెలంగాణ వీణ ,మిర్యాలగూడ**
నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ దగ్గర్లో విజయ బార్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన రుద్ర గెలాక్సీ నీ స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సోమవారం రోజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రుద్ర గెలాక్సీనీ సందర్శించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత జనరేషన్ కు తగ్గట్టు రుద్ర గెలాక్సీలో గిఫ్ట్స్ ఉన్నాయని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడ సురేందర్ రెడ్డి, గుండు నరేందర్ గౌడ్, ఉట్లపల్లి మాజీ సర్పంచ్, అడ్వకేట్ తక్కెలపల్లి శ్రీనివాస్, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళి యాదవ్, సీనియర్ పాత్రికేయులు పోలేపల్లి బాబు, రుద్ర గెలాక్సీ యజమాని పిన్నం వేణుగోపాల చారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## అల్వాల్లో మీడియా సమావేశంలో పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్



**తెలంగాణ వీణ,హైదరాబాద్....**
అల్వాల్లో మీడియా సమావేశంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు.
మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానం అనేక రైల్వే లైన్లకు, ఆఫీసులకు నిలయం. జిహెచ్ఎంసి పరిధిలో రైల్వే లైన్లు అన్ని బయట ఉన్నాయి కానీ స్టేషన్లన్నీ ఇక్కడే ఉంటాయి. మొట్టమొదట ఎంపీ అయిన తర్వాత ఈ రైల్వే సమస్యల మీద ఒకటి రెండుసార్లు జిఎంతో మీటింగ్ పెట్టుకొని ఆ తరువాత రైల్వే కేంద్ర మంత్రివర్యులతో, రైల్వే బోర్డు చైర్మన్ తో రివ్యూ మీటింగ్ పెట్టి, పార్లమెంట్లో కూడా ఈ అంశాలన్నీ లేవనెత్తి అన్ని సమస్యలు ప్రస్తావించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వంతో కోఆర్డినేషన్ కుదిరేది కాదు వారి కాంట్రిబ్యూషన్ మీరు ఎక్స్పెక్ట్ చేయొద్దు అని చెప్పిన నాడు రైల్వే మంత్రి 100% రైల్వే డిపార్ట్మెంట్ ఖర్చు చేస్తుందని ఆదేశాన్ని ఇచ్చారు.డి ఆర్ ఎమ్ సికింద్రాబాద్, డి ఆర్ ఎమ్ హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వ, రైల్వే అధికారులు మా ప్రజా ప్రతినిధులతో మీటింగ్ పెట్టాం. తుర్కపల్లి దగ్గర రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు శాంక్షన్ చేసింది మిగిలినవన్నీ కూడా మీరే పే చేసుకోవాలని చెప్పారు. రైల్వే మంత్రితో మీటింగ్ పెట్టి కొన్ని శాంక్షన్ తెచ్చాము. బొల్లారం రైల్వే స్టేషన్ పక్కన 1996 లో ఆర్ ఓ బి సాంక్షన్ అయ్యింది. 36 లక్షలు రూపాయలు కంపెన్సేషన్ కూడా ఇచ్చారు. 30 ఏళ్ల అయినా కూడా అక్కడ నిర్మాణం కాలేదు. బొల్లారం రైల్వే స్టేషన్ దగ్గర త్వరలోనే ఆర్ యూ బి నిర్మించబోతున్నాం. జనప్రియ సిగ్నల్ దగ్గర అండర్పాస్ ను 6.06 కోట్లతో నిర్మించబోతున్నాం.
మేడ్చల్లో ఒక ఆర్ యూ బి మేము రాకముందే నిర్మాణంలో ఉంది కానీ అది చాలా చిన్నదిగా ఉంది దానికి అదనపు నిధులు ఇచ్చి పొడిగిస్తున్నాం. గౌడవెల్లి దగ్గర ఒక సింగిల్ లేన్ ఆర్ యూ బి ఆల్రెడీ సాంక్షన్ అయ్యింది, దాన్ని కూడా అదనపు డబ్బులు ఇప్పించి లేన్ ఏర్పాటు చేయబోతున్నాం. గుండ్ల పోచంపల్లి దగ్గర కూడా గతంలో ఒక ఆర్ యూ బి శాంక్షన్ అయింది కానీ ల్యాండ్ ఎక్వైజేషన్ కాకపోవటం వల్ల దాన్ని ఎవరు పట్టించుకోలేదు. ఆ ల్యాండ్ కు రైల్వే ప్రభుత్వంతో డబ్బులు ఇప్పించి దాన్ని కూడా పూర్తి చేయబోతున్నాం.అల్వాల్లో కూడా ఆరు యూ బి ను సాంక్షన్ చేసుకున్నాం.గతంలో వాజ్పేయి నగర్ లో ఒక ఆర్ యూ బి సాంక్షన్ అయ్యింది శిలాఫలకం కూడా వేశారు కానీ క్యాన్సిల్ అయిపోయింది. మేము కొత్తగా ఎస్టిమేషన్ వేయించి దాన్ని కూడా శాంక్షన్ చేయిస్తాం.నేరేడ్మెట్ లో కూడా ఒక ఆర్ యూ బి సాంక్షన్ చేసాం. ఎమ్ ఎమ్ టి రైల్వే స్టేషన్ కూడా ప్లాన్ చేస్తున్నాం. గౌతమ్ నగర్ లో కూడా ఆర్ యూ బి కోసం రిఎస్టిమేషన్ వేయించి తను కూడా పూర్తి చేస్తాం.ఫతేనగర్ బ్రిడ్జి వద్ద మెట్లు కూలిపోయి ఇద్దరు కు గాయాలయ్యాయి. నేను రైల్వే అధికారులతో మీటింగ్ పెట్టి హైదరాబాదులో ఎక్కడెక్కడ అయితే ప్రజలు రైల్వే లైన్లను ఎక్కువ దాటుతున్నారో అక్కడ ఫోటో బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాము.కేంద్ర ప్రభుత్వం ఎన్నడూ లేనంతగా నిధులు ఇచ్చే పని చేస్తుంది. మేడ్చల్ రైల్వే స్టేషన్ కు 30 కోట్లు, అమృత్ స్టేషన్ల కింద చర్లపల్లి, సికింద్రాబాద్ లో మోటార్ రైల్వేస్టేషన్లో నిర్మాణం జరుగుతున్నాయి. కాచిగూడ, నాంపల్లి కూడా పూర్తవడానికి వస్తున్నాయి. సంవత్సరం కాకముందే బిజెపి వస్తే ఏం చేస్తారు, బిజెపికి ఓటు వేస్తే ఏం చేస్తారు అనే వాళ్లకి ఇవే సమాధానం. వరంగల్ నేషనల్ హైవే పైన ఎన్ టి పి సి చౌరస్తా, ఘట్కేసర్, మైసమ్మ గుట్ట, బీబీ నగర్ చౌరస్తాలలో అనేకమంది ప్రజలు చనిపోతున్నారని నేను పార్లమెంట్లో మాట్లాడితే వెంటనే 102 కోట్ల రూపాయలతో నాలుగు చౌరస్తాలలో బ్రిడ్జిలు కట్టబోతున్నారు.650 కోట్ల రూపాయలతో ఎల్బీనగర్ హైవే విస్తరణ జరుగుతుంది. క్రాసింగ్ కోసం ఇబ్బంది అవుతుందని చెప్తే 260 కోట్ల రూపాయలు అదనంగా ఇప్పించి బ్రిడ్జిలను ఏర్పాటు చేస్తున్నాం.కెమికల్ ఫెర్టిలైజర్స్ అండ్ ఫార్మసిటికల్స్ లో నేను మెంబర్ గా ఉన్నాను. పార్లమెంట్ బృందాన్ని తీసుకొచ్చి ఐడిపిల్ చూపించి 800 ఎకరాల పైచిలుకు కలిగిన 30 - 40 వేల కోట్ల ఆస్తులు కలిగినటువంటి ఈ సంస్థ ఒకప్పుడు దేశానికి ఆదర్శవంతంగా ఉండేది, మందుల ధరలకు పెద్దన్న పాత్ర పోషించే ఐడిపిల్ దాన్ని కతం పండించారు అని చెప్పి, రామగుండంలో 6300 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 30 ఏళ్ల తర్వాత మళ్లీ పునర్నిర్మాణం చేసి తెలంగాణ రైతాంగానికి ఎరువుల కొరత లేకుండా చేశారో అలానే జన ఔషధాల కేంద్రంగా దీనిని ఉపయోగించి టాబ్లెట్స్ అయిన ఏర్పాటు చేసే విధంగా చేయాలని కోరినం. ఒకప్పుడు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడమే తప్ప మరో మార్గం లేదు అనే స్థాయి నుండి నవరత్నాల పేరిట ఎలా ముందుకు పోతున్నామో, మూతపడిన వాటిని తెరిచే ప్రయత్నం చేస్తున్నాం. బేగంపేట, విమాన్ నగర్ లో 40 ఫీట్ల కాలువ సూరారం నుండి పైనుండి వస్తుంది, 40 ఫీట్లు పొడవున్న కాలువ ఇంకో పక్క నుంచి వస్తుంది. అవి రెండూ కలిసి ముందుకు పోవాలంటే 15 ఫీట్ల నుండి పోవాలి. అక్కడ ఆ స్ట్రక్చర్ అంతా పగలగొట్టించి సమస్యను తీర్చాము.

## స్థానిక అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం





**తెలంగాణ వీణ ,కూకట్ పల్లి...**
ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బోయిన్పల్లి లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ముందుగా చెరువు సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు వద్ద అసంతృప్తిగా జరుగుతున్న పనులు పై అసహనం వ్యక్తం చేశారు. చెరువును రెండు సంవత్సరాల క్రితమే ఎంతో సుందరీకరణగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో 17 కోట్లు నిధులు కేటాయించి పనులు మొదలుపెట్టామని ఇక్కడ కాలనీవాసులు దోమలతో ఇబ్బంది పడుతున్న నేపద్యంలో గుర్రపు డెక్క నిర్మూలన, చెరువు శుద్ధి బతుకమ్మ కుంట ఎంతో అందంగా తీర్చిదిద్దామని ఇంకా చెరువు సుందరీకరణ పనులు పూర్తి చేయాల్సి ఉందని ఇందుకు అధికారులకు తగిన సూచనలు చేశారు. అలాగే చెరువు వద్ద మట్టి తెచ్చి వేయడం పై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వాహనాలు పార్కింగ్ సంబంధించి నిర్మూలన చర్యలు తీసుకోవాలని, చెరువుని ఎంతో అభివృద్ధి చేద్దామన్న ఉద్దేశంతో ముందుకు వెళ్తుంటే ఈ విధంగా అధికారులు నిర్లక్ష్యం చేయడంపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కార్పొరేటర్ ముద్దమ్ నరసింహ యాదవ్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన అన్ని విభాగాల అధికారులు అసోసియేషన్ సభ్యులతో సమస్యలపై చర్చించారు. ఇందులో కాలనీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వారి వారి కాలనీలో ఉన్న డ్రైనేజ్, విద్యుత్ ,రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు సమస్యలపై వినతి పత్రాలు అందించి వారి సమస్యలను వివరించారు. వర్షాకాలం దృష్ట్యా కొన్ని కొన్ని కాలనీలో నీరు నిలవ ఉండడం వల్ల ఎన్నో ఇబ్బంది ఎదుర్కొంటున్నామని అలాగే డ్రైనేజ్ సమస్యలు అక్కడక్కడ ఉన్నాయని ఆర్ఆర్ నగర్, హెచ్ సి ఎల్ కాలనీ మొదలగు కాలనీ వాసులు వివరించడం జరిగింది. ఇందుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ వారి వినతి పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులకు ఆ పత్రాలు అందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. అలాగే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అనేక పనులు పెండింగ్లో ఉండిపోయాయని కొన్ని పనులు నిధులు కేటాయించినా కూడా ముందుకు సాగనివ్వడం లేదని, అధికారులు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని అన్నారు. బోయిన్పల్లి లోని ప్రధానంగా రోడ్డు విస్తరణ పనులు కూడా ఆగిపోవడాన్ని ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా ముందుకు వెళతామని అన్ని సమస్యలు సత్వరమే పూర్తి చేస్తామని ప్రజలకు ఎప్పుడూ నేను అండగా ఉంటానని అభివృద్ధికి ఎక్కడైనా అధికారులు కానీ, ప్రభుత్వం కానీ నిర్లక్ష్యం వహిస్తే ప్రజల పక్షాన పోరాడడానికి నేనెప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శాంతి భద్రతల విషయంలో పోలీసు అధికారులు కూడా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగా ల అధికారులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# బిజినెస్

# తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసా..?

## స్టాక్ మార్కెట్‌లో నాలుగో రోజు ర్యాలీ.. 256 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్..!



**తెలంగాణవీణ, బిజినెస్**

దేశీయ స్టాక్ మార్కెట్లలో వరుసగా నాలుగో రోజు ర్యాలీ కొనసాగింది. ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ నిర్ణయం తర్వాత మార్కెట్లు పుంజుకున్నాయి. సీఆర్ఆర్ తగ్గింపు తదితర నిర్ణయాలు మార్కెట్‌లో పెట్టుబడిదారులను ఆకర్షించాయి. ఈ క్రమంలో వారంలోని తొలిరోజైన సోమవారం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే 30-షేర్ల బీఎస్ఈ సెన్సెక్స్ 82,574.55 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,369.24 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 82,669.00 పాయింట్లకు పెరిగింది. చివరకు 256.22 పాయింట్లు పెరిగి 82,445.21 పాయింట్ల వద్ద ముగిసింది.నిఫ్టీ 100.15 పాయింట్లు పెరిగి.. 25,103.20 పాయింట్ల వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,667 షేర్లు లాభపడగా.. 1,374 షేర్లు పతనమయ్యాయి. రియల్టీ మినహా అన్ని ఇతర రంగాల సూచీలు ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, పీఎస్‌యూ బ్యాంక్ ఒక్కొక్కటి ఒకశాతం వరకు పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు జంప్ చేశాయి. బజాజ్ ఫైనాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, జియో ఫైనాన్షియల్, ట్రెంట్ నిఫ్టీలో ప్రధాన లాభాలను ఆర్జించగా, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్ కంపెనీ, ఎం అండ్ ఎం, అదానీ పోర్ట్స్, ఎటర్నల్ నష్టపోయాయి.బీఎస్ఈ-లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ మునుపటి సెషన్‌లో రూ.451.13 లక్షల కోట్ల నుంచి రూ.455.11 లక్షల కోట్లకు పెరగడంతో పెట్టుబడిదారుల సంపద రూ.3.9 లక్షల కోట్ల లక్షల కోట్లకు పెరిగింది. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ రికార్డు స్థాయిలో కొనసాగింది. ఇండెక్స్ 57,049.50కి చేరుకుని 0.5 శాతం లాభపడింది. గోద్రేజ్ ఇండస్ట్రీస్, మణప్పురం ఫైనాన్స్, ఎంసీఎక్స్ ఇండియా, హ్యుందాయ్ మోటార్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ముత్తూట్ ఫైనాన్స్, లారస్ ల్యాబ్స్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, నువామా వెల్త్, హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ, బజాజ్ ఫైనాన్స్, ఆస్ట్రాజెనెకా ఫార్మా, ఎస్‌బీఐ కార్డ్స్, సిటీ యూనియన్ బ్యాంక్, నిప్పాన్ లైఫ్, ఎల్‌టీ ఫైనాన్స్, అనుపమ్ రసాయనన్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, ఎస్ఆర్ఎఫ్ సహా 170 కంటే ఎక్కువ స్టాక్స్ బీఎస్ఈలో 52 వారాల గరిష్టాన్ని తాకాయి.

**తెలంగాణవీణ, బిజినెస్**

మన ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా బంగారం కొనుగోలు చేయడం భారతీయ సాంప్రదాయంలో ఉంది. ఇక పెళ్లి సీజన్ వచ్చిందంటే చాలు బంగారం షాపులన్ని వినియోగదారులతో కిటకిటలాడుతుంటాయి. అయితే భారతదేశంలో బంగారం అంటే మహిళలకు ఎంతో ఇష్టం. ధరలు పెరిగినా, తగ్గినా వినియోగదారులకు షాపులన్ని కిటకిటలాడుతుంటాయి. ఇక తాజాగా జూన్9వ తేదీన దేశీయంగా బంగారం ధరలు అతి స్వల్పంగా తగ్గాయి. అంటే తులం బంగారంపై కేవలం పది రూపాయలు మాత్రమే తగ్గింది. ఇటీవల బంగారం ధర ఏకంగా లక్ష రూపాయాలు దాటేసింది. ఆ తర్వాత క్రమ క్రమంగా దిగి వచ్చింది. ఇప్పుడు మళ్లీ లక్ష రూపాయలు దాటేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది. మరి దేశంలోని ప్రధాన నగరాల్లో ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..



-చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది.

-ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది.

-ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 98,110 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,940 రూపాయల వద్ద కొనసాగుతోంది.

-హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది.

-విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది.

-ఇక వెండి విషయానికొస్తే కిలోపై అతి స్వల్పంగా అంటే వంద రూపాయల మేర తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం కిలో వెండి ధర లక్షా 6900 రూపాయల వద్ద కొనసాగుతోంది.

## ఈవీ కార్ల అమ్మకాల్లో మహీంద్రా రికార్డులు..

### 70 రోజుల్లో 10 వేల కార్ల అమ్మకాలు

**తెలంగాణవీణ, బిజినెస్**

మహీంద్రా & మహీంద్రా ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాల్లో ఏ కంపెనీ సాధించని కొత్త మైలురాయిని సాధించింది. ఆ కంపెనీ మార్చి మధ్యలో ప్రారంభించిన ఈవీ డెలివరీలు కేవలం 70 రోజుల్లోనే 10,000 యూనిట్లకు పైగా కార్లు అమ్ముడయ్యాయి. ఎక్స్ఈవీ 9ఈ, బీఈ6 ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలు కారణంగానే ఈ స్థాయి అమ్మకాలు సాధ్యమయ్యాయి. ఈ కంపెనీ ప్రస్తుతం రెండు మోడళ్లలో పూర్తిగా లోడ్ చేయబడిన 'ప్యాక్ త్రీ' వేరియంట్లను మాత్రమే అందిస్తోంది. ఈ కార్లు 79 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్తో వస్తాయి.మహీంద్రా ప్రతి మోడల్‌కు సంబంధించిన వ్యక్తిగత అమ్మకాల గణాంకాలను వెల్లడించనప్పటికీ



ప్రారంభ ట్రెండ్ స్పష్టంగా ఎక్స్ఈవీ 9ఈ మరింత ప్రజాదరణ పొందుతున్నట్లు చూపిస్తుంది. రెండు మోడళ్లపై కస్టమర్ ఆసక్తి ప్రారంభం నుంచి అధికంగా ఉంది. బుకింగ్స్ మొదటి రోజున మహీంద్రాకు కలిపి 30,179 ఆర్డర్లు వచ్చాయి. వాటిలో ఎక్స్ఈవీ 9ఈ 56 శాతం, బీఈ 6 మిగిలిన 44 శాతం బుకింగ్లను పొందాయి. బుకింగ్స్ మొత్తం విలువ రూ. 8,472 కోట్లుగా ఉంది. ఎక్స్ఈవీ 9ఈ ధర రూ.21.90 లక్షల నుంచి రూ.30.50 లక్షల మధ్య ఉంటుంది. బీఈ 6 ధర రూ.18.90 లక్షల నుంచి ప్రారంభమై రూ.26.90 లక్షల వరకు ఉంటుంది. ఎక్స్ఈవీ 9ఈ కారును ఒక్కసారి ఛార్జ్ చేస్తే 656 కి.మీ మైలేజ్ ఇస్తుంది. అలాగే బీఈ 6 683 కి.మీ మైలేజ్ ఇస్తుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ రెండు ఎస్‌యూవీలను 140 కేడబ్ల్యూ డీసీ ఫాస్ట్ ఛార్జర్ ఉపయోగించి కేవలం 20 నిమిషాల్లో 20 నుంచి 80 శాతం వరకు ఛార్జ్ చేయవచ్చు. ఎక్స్ఈవీ 9ఈ 282 బీహెచ్‌పీ, 380 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. క్యాబిన్ లోపల మహీంద్రా ఎస్‌యూవీలను హైటెక్ సెటప్‌తో అమర్చారు. ఇందులో మూడు స్క్రీన్లు, 16 స్పీకర్ సౌండ్ సిస్టమ్, ఏఆర్-ఆధారిత హెడ్స్- అప్ డిస్‌ప్లే, డ్రైవర్, ప్రయాణీకులను పర్యవేక్షించడానికి కెమెరాలు వంటి ఫీచర్లు ఆకట్టుకుంటున్నాయి.

## మోనోకినీలో పీవీ సింధు.. బ్యాడ్మింటన్ స్టార్ ఫొటోలు వైరల్

**తెలంగాణవీణ, క్రీడలు :**

ఒలింపిక్ విజేత పీవీ సింధు ప్రస్తుతం ఫామ్ లేక ఇబ్బందిపడుతున్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో 2022లో సింగపూర్ ఓపెన్‌లో గెలిచిన ఈ అమ్మడు ఆ తర్వాత ఏ మేజర్ టోర్నిలో విజేతగా నిలవలేదు. రీసెంట్‌గా జరిగిన మలేషియా మాస్టర్స్‌లో తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన భారత షట్లర్.. ఇండోనేషియా ఓపెన్ లోనూ ఉసూరుమనిపించింది. గెలవాల్సిన మ్యాచ్‌లో పట్టుకోల్పోయి రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. ఇదిలావుంటే పీవీ ఆటకు దూరంగా ఉండి పర్సనల్ టైం గడపడానికి తన భర్తతో కలిసి వెకేషన్‌కి చెక్కేసింది.వియత్నంలోని అమనోయిలో తన భర్తతో కలిసి వెకేషన్ ఎంజాయ్ చేస్తుంది ఈ అమ్మడు. అయితే తాజాగా ఈ బ్యాడ్మింటన్ స్టార్ మోనోకినీలో మెరిసింది. తాజాగా ఈ ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఒక మంచి బ్రేక్ కావాలి.. అంటూ ఈ పోస్ట్‌లో రాసుకోచ్చింది.



# స్పోర్ట్స్

## అందుకే కెప్టెన్సీని ఇష్టపడుతా.. అయ్యర్ పంచుకున్న విశేషాలివి!



**తెలంగాణవీణ, క్రీడలు :**

నాయకుడంటే ముందుండి నడిపించాలి. అనామకులతో కూడిన బృందాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాలి. ఒక్కమాటలో చెప్పాలంటే.. ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఉంటూ, అందర్నీ సమన్వయం చేసుకుంటూ మునిగిపోతున్న నావను ఒడ్డుకు చేర్చేవాడే నిజమైన కెప్టెన్. ఈ మాటలు శ్రేయాస్ అయ్యర్ కు అతికినట్టు సరిపోతాయి. తన నాయకత్వ పటిమతో 18వ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లిన అయ్యర్ తాజాగా 'టీ20 ముంబై లీగ్'లోనూ తన ముద్ర వేశాడు.తన మార్క్ కెప్టెన్సీతో సొబో ముంబై ఫాల్కన్స్ ను సెమీఫైనల్‌కు తీసుకెళ్లాడు. లీగ్ ఏదైనా సరే తన సారథ్యానికి తిరుగులేదని చాటుతున్న అయ్యర్.. కెప్టెన్సీని ఎంతో ఇష్టపడుతానని చెబుతున్నాడు. ఈ సొగసరి బ్యాటర్ ఇంకా ఏం చెప్పాడంటే..'నాకు కెప్టెన్సీ అంటే ఇష్టం. నాయకత్వం వహించే సమయంలో నాలోని అత్యుత్తమ సామర్థ్యాన్ని కనబరుస్తాను.సారథ్యం అనేది పరిణితితో కూడిన ఒక బాధ్యత. జట్టు కోసం ప్రతిసారి అత్యుత్తమంగా ఆడాల్సి వస్తుంది. అలానే జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు అందరూ కెప్టెన్ వైపే చూస్తారు. అందుకే.. నేను లీడర్‌గా ఉండేందుకు ఇష్టపడుతా. 22 ఏళ్లప్పుడే తొలిసారి జట్టు పగ్గాలు అందుకున్నా. ఆ సమయంలో ఒక సారథికి ఎదురయ్యే సవాళ్లను నేర్పుగా అధిగమించాను 'నీ కెప్టెన్సీ రహస్యం ఏంటి ?' అని అందరూ అడుగుతుంటారు. వాళ్లకు నేను చెప్పేది ఒక్కటే.. నేను కూల్‌గా ఉంటాను. నా ముందున్న వనరుల్ని సద్వినియోగం చేసుకోవడంపైనే దృష్టి సారిస్తా. మ్యాచ్ జరుగుతున్నంత సేపు ఫోకస్‌గా ఉండేందుకు ప్రయత్నిస్తా. వర్తమానంలోనే ఉంటూ పరిస్థితులకు తగ్గట్టు నడుచుకుంటాను. స్టాండ్స్‌లోని అభిమానులను ఉత్సాహపరచడం, వాళ్లు నా పేరు మార్మోగిపోయేలా అరుస్తుంటే భలే మజాగా ఉంటుంది. ఫ్యాన్స్ మద్దతుతో మరింత స్ఫూర్తి పొందుతాను అని అయ్యర్ వెల్లడించాడు.

## స్వదేశంలో వెస్టిండీస్, ఆస్ట్రేలియా సిరీస్.. మ్యాచ్ వేదికల్లో మార్పులు.!


**తెలంగాణవీణ, క్రీడలు :**

ఐపీఎల్ ముగియడంతో ఇంగ్లండ్ పర్యటన కు వెళ్లిన భారత జట్టు అనంతరం స్వదేశంలో వన్డే సిరీస్ ఆడనుంది. మహిళల జట్టు సైతం సొంతగడ్డపై ఆస్ట్రేలియా తో తలపడనుంది. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి సోమవారం మ్యాచ్ వేదికలను ఖరారు చేసింది. అయితే.. షెడ్యూల్ ప్రకారం ముందస్తుగా కేటాయించిన మైదానాల్లో స్వల్ప మార్పులు చేసింది బీసీసీఐ.వెస్టిండీస్ పురుషుల జట్టు అక్టోబర్‌లో రెండు టెస్టుల సిరీస్ కోసం భారత పర్యటనకు రానుంది. ఇరుజట్ల మధ్య తొలి మ్యాచ్ అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లో జరుగనుంది. అనంతరం 10వ తేదీన రెండో టెస్టు కోల్‌కతాలో జరగాల్సింది. కానీ, ఈ మ్యాచ్‌ను వేదికను ఢిల్లీకి తరలించింది బీసీసీఐ. నవంబర్ 14న భారత్, దక్షిణాఫ్రికాలు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానంలో తొలి టెస్టు ఆడాల్సింది. కానీ, ఇప్పుడు ఆ మ్యాచ్‌కు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది.



### చిదంబరంలో కాదు

హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమిండియా స్వదేశంలో ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. ఇంతకుముందు ఈ మూడు వన్డేల సిరీస్‌ను చెన్నైలోని చిదంబరం స్టేడియంలో నిర్వహించాలనుకున్నారు. కానీ, కానీ, అక్కడ పిచ్, ఔట్‌ఫీల్డ్ మరమ్మతు పనులు జరుగుతున్నందున వేదికను మార్చాలని బీసీసీఐ భావించింది. అందుకే వీటిలో తొలి రెండు మ్యాచ్‌లను ఛండీగఢ్‌లో, చివరి వన్డేను ఢిల్లీలో జరపాలని బీసీసీఐ నిర్ణయించింది.అలానే భారత 'ఏ' జట్టుతో దక్షిణాఫ్రికా 'ఏ' జట్టు మ్యాచ్‌ల వేదిక కూడా మారింది. నవంబర్ 13 నుంచి మూడు వన్డే మ్యాచులకు చిన్నస్వామి స్టేడియం ఆతిథ్యం ఇవ్వాల్సింది. అయితే.. ఈ మైదానం బదులు రాజ్‌కోట్‌లో సఫారీ ఏ జట్టుతో భారత కుర్రజట్టు తలపడనుంది.




## లేడీ మాఫియా డాన్‌గా కీర్తి సురేశ్

తెలంగాణవీణ, సినిమా :

బాలీవుడ్‌లో 'అక్క' అనే వెబ్ సిరీస్‌లో నటిస్తున్నది మహానటి కీర్తి సురేశ్. ఇందులో ఈమె ఓ మాఫియా డాన్‌గా కనిపిస్తుందట. రీసెంట్‌గా ఈ విషయంపై బాలీవుడ్ మీడియా కీర్తి సురేష్‌ని ప్రశ్నించింది. కీర్తి మాట్లాడుతూ 'ఇదొక ఛాలెంజింగ్ రోల్. నటిగా నాకు మాత్రమే ఇలాంటి పాత్రలు దక్కడం అదృష్టం. ఇందులో నా గెటప్, శారీరక భాష పెక్యులర్‌గా ఉంటాయ్ దర్శకుడు ధర్మరాజ్ శెట్టి అద్భుతమైన కాన్సెప్ట్‌తో 'అక్క'ను తీర్చిదిద్దుతున్నారు. కథానుగుణంగా రాధికా ఆప్టే ఈ సిరీస్‌కి కథానాయిక. మరి 'అక్క' ఎవరు? అనే విషయం మాత్రం సస్పెన్స్.' అంటూ అందంగా నవ్వేసింది కీర్తి సురేశ్. ప్రతిష్టాత్మక యష్ రాజ్ ఫిల్మ్స్ పతాకంపై ఈ సిరీస్ రూపొందుతున్నది.



## బాలయ్య ఫ్యాన్స్‌కి పూనకాలు తెప్పిస్తున్న అఖండ 2 టీజర్..

### గూస్‌బంప్స్ తెప్పిస్తున్న సీన్స్

తెలంగాణవీణ, సినిమా :

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ చిత్రాల దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం అఖండ2. తొలి పార్ట్ సూపర్ హిట్ సాధించడంతో రెండో పార్ట్‌పై అంచనాలు భారీగా ఉన్నాయి. రేపు బాలయ్య బర్త్ డే సందర్భంగా టీజర్ విడుదలైంది. ఈ టీజర్ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పిస్తుంది. బాలయ్య తనదైన శైలిలో డైలాగ్స్‌తో అదరగొట్టారు. 'నా శివుడి అనుమతి లేనిదే.. ఆ యముడు కన్నేత్తి చూడడు.. నువ్వు చూస్తావా..' అంటూ చెప్పిన డైలాగ్ చాలా బాగుంది.ఇక తమన్ ఎప్పటి మాదిరిగానే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ తో అదరగొట్టేశారు.. మొత్తంగా టీజర్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఇక ఈ టీజర్‌తో చిత్రంపై అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. డైరెక్టర్ బోయపాటి మార్క్ కనిపించేలా బాలయ్య 'అఖండ రుద్ర తాండవం' గూస్ బంప్స్ తెప్పిస్తోంది. 'శంభో' అంటూ హిమాలయాల బ్యాక్ గ్రౌండ్‌తో టీజర్ ప్రారంభం కాగా.. సింహం శివుడి రూపంలో ఉందా అన్నట్లుగా బాలయ్య ఎంట్రీ అదిరిపోయింది. గతంలో ఎప్పుడు కనిపించని విధంగా బాలయ్య కనిపించే సరికి ఫ్యాన్స్‌కి పిచ్చెక్కిపోతుంది. త్రిశూలం చేతబట్టి, ఒళ్లంతా విబూదితో జటాజూటధారియై.. ధర్మాన్ని కాపాడేందుకు సాక్షాత్తూ పరమశివుడే సింహం రూపంలో వస్తున్నాడా అన్నట్టుగా బాలయ్యని పవర్ ఫుల్ లుక్‌లో చూపించారు బోయపాటి. అభిమానుల అంచనాలని ఏమాత్రం తగ్గకుండా పవర్ ఫుల్ యాక్షన్‌తో గూస్ బంప్స్ తెప్పించేలా బాలయ్యను చూపించారు బోయపాటి. వేదం చదివిన శరభం యుద్ధానికి ఎదిగింది అంటూ సాగే డైలాగ్ మూవీపై హైప్ పెంచింది. ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై నిర్మాత రామ్ ఆచంట, గోపిచంద్ ఆచంట నిర్మిస్తున్నారు.ఈ సినిమాను నందమూరి తేజస్విని సమర్పించడం విశేషంగా మారింది. ఇక ఈ సినిమాలో సంయుక్త హీరోయిన్‌గా నటిస్తున్నారు.
అయితే నట సింహం బాలయ్య బర్ డే సందర్భంగా విడుదలైన టీజర్ నెట్టింట హల్‌చల్ చేస్తుంది.



## కుర్రహీరోయిన్స్‌కు పోటీ ఇస్తున్న బొమ్మరిల్లు బ్యూటీ

తెలంగాణవీణ, సినిమా :

ఒకప్పుడు తెలుగులో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి ఇప్పుడు టాలీవుడ్ కు దూరం అయిన హీరోయిన్స్ లో జెనీలియా ఒకరు. ఇప్పటికీ చాలా మంది అభిమాన హీరోయిన్ జెనీలియానే.. అప్పటికే ఈ ముద్దుగుమ్మ తన నటనతో పాటు అందంతో ఆకట్టుకుంది. చిన్న వయసులోనే నటిగా సినీరంగంలోకి అడుగుపెట్టింది. తుజే మేరీ కసమ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రంలో రితేష్ దేశ్ ముఖ్ హీరోగా నటించారు. తొలి చిత్రంలోనే ఏర్పడిన వీరిద్దరి పరిచయం ఆ తర్వాత ప్రేమగా మారింది.బాయ్స్ సినిమాతో సౌత్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన జెనీలియా.. ఆ తర్వాత వరుస సినిమాలతో అలరించింది. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత వరుసగా ఆఫర్స్ అందుకుంది. తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా మారింది. తెలుగులో బొమ్మరిల్లు సినిమాతో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఇక తెలుగులో సత్యం (2003), సై (2004), బొమ్మరిల్లు (2006), ఢీ (2007), రెడీ (2008), కథ (2009) వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయింది. ముఖ్యంగా బొమ్మరిల్లు చిత్రంలో ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు (ఉత్తమ నటి – తెలుగు) లభించింది.ఆతర్వాత టాలీవుడ్ కు దూరం అయ్యింది. బాలీవుడ్ లో వరుసగా సినిమాలు చేసి మెప్పించింది హిందీలో మస్తీ (2004), జానే తు... యా జానే నా (2008), తమిళంలో సంతోష్ సుబ్రమణియం (2008) వంటి చిత్రాల్లో నటించి విజయం సాధించింది. ఇప్పటికీ తరగని వయసుతో జెనీలియా పేక్షకులను కట్టిపడేస్తుంది. సోషల్ మీడియాలో ఆమె ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి.




## అనుకున్న తేదీకే నితిన్ 'తమ్ముడు'.. ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చిన టీం.!

తెలంగాణవీణ, సినిమా :

టాలీవుడ్ నటుడు నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తమ్ముడు. వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కన్నడ నటి సప్తమి గౌడ కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రాన్ని 2025 జూలై 4న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, విజయ్ దేవరకొండ 'కింగ్ డమ్' కూడా జూలై 04న రానుండటంతో ఈ సినిమా వాయిదా పడుతుందని అందరూ అనుకున్నారు. అయితే ఈ వార్తలకు చెక్ పెడుతూ తాజాగా అనుకున్న తేదీకే ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ ట్రైలర్‌ను జూన్ 11న సాయంత్రం రిలీజ్ చేయనున్నట్లు ఎక్స్ వేదికగా ప్రకటించింది.ఈ సినిమాలో లయ, స్వశిక, వర్ష బొల్లమ్మ, సౌరభ్ సచ్‌దేవా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించారు.

## 'హరిహర వీరమల్లు' కొత్త రిలీజ్ డేట్ అదేనా..

### వైరలవుతున్న పోస్ట్.!




తెలంగాణవీణ, సినిమా :

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారీ పీరియాడిక్ యాక్షన్ చిత్రం 'హరి హర వీర మల్లు'. ఈ సినిమా ఇటీవల వాయిదా పడిన విషయం తెలిసిందే. జూన్ 12న రావాల్సిన ఈ చిత్రం గ్రాఫిక్స్ పనుల కారణంగా ఆలస్యం అవుతుండడంతో వాయిదా వేసినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అయితే ఈ సినిమాకు విడుదల తేదీకి సంబంధించి తాజాగా మరో అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాను జూన్ 26న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి ఓవర్సీస్‌కి చెందిన డిస్ట్రిబ్యూటర్స్ పెట్టిన ఒక పోస్ట్ వైరల్‌గా మారింది. ఈ పోస్ట్‌లో హరిహర వీరమల్లు జూన్ 26న రాబోతుందంటూ పోస్ట్ పెట్టారు. కాగా దీనిపై చిత్రబృందం అధికారికంగా స్పందించాల్సి ఉంది.ఎ.ఎమ్. జ్యోతికృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఎ.ఎమ్. రత్నం సమర్పణలో, మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఎ. దయాకర్ రావు ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మరోవైపు హరిహర వీరమల్లు నిర్మాతకి ప్రైమ్ వీడియో కండిషన్ పెట్టినట్లు తెలుస్తుంది.

Published and printed by ulloju Srinivas on behlf of Veena publications printed at telangana Veena plot no.204 Maitri apartments.opp BSNL office ECIL kapra,med responsible for selection of news under the prb act, phone number 040 35668720 rni reg no.teltel/2280 reproduction in whole or in part without written